# సింగిల్ పేజీ కథలు

## ఇద్దరూ ఇద్దరే

మావారికి ట్రాన్స్‌ఫర్ అవ  తో ముందుగానే జాయిన్ అవడానికి కాకినాడ వెళ్లారు

ఇల్లు చూసి అడ్వాన్స్ ఇచ్చి మా  రమ్మని ఫోన్ చేయగానే హడావుడిగా రెండు రోజుల్లో  మాన్లన్నీ సర్దుకుని లారీకి ఎక్కించి మేము ట్రైన్‌లో బయ  దేరాం.

కొంచెం స్థిమితపడ్డాక చుట్టూ  రికించి చూసాను. సీట్లు, బెర్త్‌లు అని లేకుండా అన్ని  పైనా జనం ఎక్కి కూర్చుని వున్నారు. అవి పెళ్లిళ్ల రోజు  కూడా కావడంతో. అందరి లగేజీ కూడా మాలాగే చాల  ఎక్కువగా వుంది. ఎక్కడ సందు కన్పిస్తే అక్కడ సీట్ల క్రి  వకి సామాన్లు తోసేస్తున్నారు.

మధ్యమధ్య స్టేషన్లలో ట్రైన్ ఆగ  హ తుని చేరింది. అక్కడా ఒకటే జనం. తోసుకుంటూ  క్కారు. అందులో ఒక యువకుడు కంపార్ట్‌మెంట్ అ  తా తిరిగి ఎక్కడా సీటు దొరక్కపోవడంతో మా సీటు  క్కన నిల్చున్నాడు. జీన్స్‌పాంట్, కళ్లకి కళ్లద్దాలు, ప్యాంట్  పేజర్, భుజాలకి బేగ్ తగిలించుకుని చాలా స్టైల్‌గా ఉన్నాడు. బూట్ల సంగతి మరి చెప్పనే అక్కర్లేదు.

మాపై బెర్త్‌పైన ఒక యువకుడు  శాఖ నుండే పైన పడుకుని గురక పెట్టడం మాకు విని  స్తూనే ఉంది. ఆ రేబాన్ యువకుడు పైన పడుకుని వు  అతన్ని ''ఏయ్! మిస్టర్ లెగు'' అంటూ లేపాడు.

మంచి నిద్రలోవున్న ఆ యువకుడ ''ఏం కావాలి?'' అని అడిగాడు.

ఇతను ''ఈ ట్రైన్ నీ బాబు సొమ  నుకున్నావా? బెర్త్ ఆక్రమి  చుకుని పడుకోవడానికి. ఇది జనరల్ కంపార్ట్‌మెంట్  నువ్వు ఈ బెర్త్‌ను రిజర్వు చేయించుకున్నట్లు పడుకు  న్నావు'' అంటూ మధ్య మధ్య ఇంగ్లీషులో ఒక లెక్చర్  ంచాడు.



పైను  న్న యువకుడు ''అవును నా బాబు సొమ్మే. ఎవరితో వె  కుంటావో చెప్పుకో. నేను ఈ బెర్త్‌పై నుండి మటుకు లేవను'' అన్నాడు.

ఇద్దరి వాదనలను మేమందరం ఆసక్తిగా వింటున్నాం. ఇద్దరూ కొట్టుకునే స్థాయివరకు వచ్చింది. కాసేపటికి దెబ్బలాట సద్దుమణిగింది.

రేబాన్ యువకుడు కాసేపటికి మా సీటు దగ్గరే ఆను కుని బేగ్‌లోనున్న సెల్‌ఫోన్‌ని తీసి ఎవరెవరితోనో మాట్లాడాడు. కొంచెంసేపటికి బేగ్‌లో నుండి ఖరీదైన విదేశీ వాక్‌మాన్ తీసి చెవులకి పెట్టుకుని దానిలో వచ్చే పాశ్చాత్య సంగీతానికి అనుగుణంగా తలను అటూ ఇటూ ఊపుతున్నాడు. ఈ పనులన్నీ మా అందరితోపాటు పైనున్న యువకుడు కూడా గుడ్లప్పగించి చూడడం నాకంటబడకపోలేదు.

కాసేపటికి నేను మా అత్తగారు ముందురోజు రాత్రి నిద్రలేమివల్ల, సామాన్లు సర్ది ఒళ్ళు అలసిపోవడంతో కూర్చునే నిద్రలోకి జారుకున్నాం. ట్రైన్ ఏదో స్టేషనలో ఆగింది. జామపళ్లవాడి కేకతో మళ్లీ మెలకువ వచ్చి తుళ్లిపడి లేచాము.

కళ్ళు తెరిచి చూసేటప్పటికి మా తలలపై రెండు జతల బూట్లు కదులుతూ మట్టి మామీద పడుతున్నది. పైకి తల ఎత్తి ఎవరబ్బా అని చూసేటప్పటికి ఆశ్చర్యపోవడం మావంతయింది. ఇందాక దెబ్బలాడుకున్న ఇద్దరు యువకులు ప్రక్కప్రక్కన చేరి కాళ్ళు ఊపుతున్నారు. చెరొకరు చెరొక వాక్‌మెన్ పెట్టుకుని పాటలు వింటూ తన్మయత్వంతో తలలు ఊపుతున్నారు.

నేను మా అత్తగారు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ నవ్వుకున్నాం. ఇంతలో సామర్లకోట స్టేషన్ వచ్చింది. దిగిపోయాం. మావారికి ఈ సంఘటన తప్పకుండా చెప్పాలని అనుకున్నాను.


**-ఎ.తనూజ**

ఎఫ్-3, అఖిలా అపార్ట్‌మెంట్స్

రెడ్‌క్రాస్ స్ట్రీట్, గాంధీనగర్, కాకినాడ.


## రాజకీయ ప్రసంగం

నవంబర్ పధ్నాలుగు.

బాలల దినోత్సవం సందర్భంగా  స్కూల్ ఫంక్షన్‌కి మంత్రిగారిని ఆహ్వా  చడంతో ఆయన వచ్చారు. సభ ప్రారం  మైంది. వేదికనలంకరించిన వారందరూ మాట్లాడిన తరువాత మంత్రిగారు ఉపన్యసిస్తూ ''బాలలంటే ఎవరనుకున్నారు? భావిపౌరులు. ఈ దేశాన్ని పాలించే రేపటి పౌరులు. అయితే మనం ఈ బాలల దినోత్సవాన్ని ఇంత సంబరంగా జరుపుకుంటున్నాంగానీ విచారించవలసిన విషయం ఒకటుంది. అదేమిటంటే!'' అని ఆగి మంచినీళ్ళు  త్రాగారు. మళ్లా తన ఉపన్యాసాన్ని ఆవేశ ధోరణిలో కొనసాగిస్తూ ''నేడు మన దేశంలో... పోనీ మన రాష్ట్రంలో... అహా అదికాదూ మన ఊ  చూసుకుంటే ఎంతోమంది బాలలు కార్  కులుగా తినడానికి తి  లేక చెత్తకుప్పలపై ఎంగిలి మెతుకుల  ఏరుకు తింటూ కాఫీ కప్పులు కడుగు  ా, బరువులు



మోస్తూ ప్రమాదకర య  త పరిశ్రమల్లో పనిచేస్తూ ధనవంతుల ఇ  ళ్లో వెట్టిచాకిరీ చేస్తూ ఈ బాల కార్మికు  బానిసలుగా దుర్భర జీవితం గడుపుతున్నారు. కాబట్టి ఆటపాటలాడుకోవాల్సిన వయసులో యజమానుల దోపిడీకి బలైపోతున్న ఈ బాల కార్మికుల నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుపరచి వారి బాగోగులను పట్టించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు మనందరిపైనా వుందని నేను మనవి చేస్తున్నాను'' మంత్రిగారు ఆవేశంగా అరుస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

మంత్రిగారి ఉపన్యాసానికి చప్పట్లు మారుమ్రోగాయి.

ఆ చప్పట్లను చూసి మంత్రిగారు మురిసిపోయారు.

★★★

ఆ సాయంత్రం...

మంత్రిగారు ఇంట్లో తన అనుచరులతో మాట్లాడుతూ-

''ఉదయం స్కూల్ ఫంక్షన్‌లో ఎలా వుంది నా స్పీచ్?'' అన్నారు.

''అదిరిపోయింది సార్'' అందరూ పొగడ్తలతో ముంచెత్తారు. మంత్రిగారు ఉబ్బితబ్బిబ్బైపోయారు.

ఇంతలో మంత్రిగారింట్లో పనిచేసే నానిగాడు కాఫీలు పట్టుకొస్తూ చేయి జారడంతో కప్పులు పడిపోయాయి. మంత్రిగారికి కోపమొచ్చింది.

''ఒరేయ్ వెధవా! ఇంతకాలం నుంచి పని చేస్తున్నావు. కాఫీలు పట్టుకు రావడం రాలేదా? అయినా ఇంత ఆలస్యంగా వచ్చావు. ఇంతసేపు ఏం చేస్తున్నావురా?'' అని పన్నెండేళ్ళ నానిగాడిని గొడ్డును బాదినట్లు కొట్టాడు మంత్రి.

ఈ దృశ్యాన్ని చూసిన వారంతా ముక్కున వేలేసుకున్నారు.


**-కత్తిమండ ప్రతాప్**

సఖినేటిపల్లి పోస్ట్

తూర్పు గోదావరి జిల్లా